**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30-04-2018.**

## పోలీస్ కమీషనర్ గారిని కలిసిన బెజవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విజయవాడ బార్ అసోసియేషన్ నూతనంగా 2018-19కు ది.29.03.2018వ తేది జరిగిన ఎన్నికల్లో బార్ అసోసియేషన్ (బీబీఏ) తరుపున విజయం సాధించిన నూతన అధ్యక్షులు శ్రీ కొండపల్లి సత్యన్నారాయణ గారు మరియు అసోసియేషన్ నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు నూతనంగా ఎన్నికైన శ్రీ కొండపల్లి సత్యన్నారాయణ గారికి మరియు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ నూతన కార్యవర్గం సమాజానికి మరిన్ని న్యాయసేవలను అందించాలని కోరారు. నేర న్యాయ వ్యవస్థలో పోలీసులు మరియు న్యాయవాదులు ప్రధాన పాత్రపోషిస్తారని, న్యాయాన్ని సంరక్షించడంలో ఇద్దరి పాత్రలు అసమాన్యమైనవి అని అన్నారు. ఇద్దరు ఒకరి నొకరు గౌరవించుకోవడం ద్వారా వృత్తివిలువలు నిలబెట్టి సమాజానికి మరిన్ని న్యాయ శావలు అందించవచ్చు అన్నారు.

ఈ సందర్భంగా న్యాయవాదుల సాధారణ సంక్షేమం, కోర్టు కాంప్లెక్స్ దగ్గర ట్రాఫిక్ సమస్యలు, మరియు నూతన కోర్టు ఆవరణలో పార్కింగ్ ఏర్పాట్లు, పోలీస్ న్యాయవాదుల సంబందాలపై చర్చించడం జరిగింది.

ప్రముఖంగా ఇరువురి మధ్య ఏసమస్యనైనా చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఈ మద్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలలో కూడా చర్చల ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవడం ఇరువురి సంబంద భాంధవ్యాలు మరింత చేరువయ్యామని అన్నారు.

పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ శ్రీ కొండపల్లి సత్యన్నారాయణ గారు గత రెండ సంవత్సరాల నుండి కాల్‌మని సెల్‌లో వివాద పరిష్కార వ్యవస్థలో బాగంగా ఉండి ఎంతో మంది బాదితులకు సత్వర న్యాయం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని, లాభాపేక్ష లేకుండా నిస్వార్ధ సేవలు అందించారని కొనియాడారు.

శ్రీమతి చంద్రకుమారి మహిళా సెక్రెటరి చట్టపరమైన అక్షరాస్యత శిబిరాలను నిర్వహించి ప్రజలలో న్యాయపరమైన ఎన్నో అంశ్యాలపై ప్రజలలో అవగాహన తీసుకు వచ్చారని మున్ముందు నిర్వహించే శిబిరాలలో మహిళామిత్ర మెంబర్‌లు పాల్గొని మహిళా సమస్యలపై పూర్తి అవగాహన కల్పించి మహిళలను మరింత చైతన్య వంతులను చేయడానికి చర్చించామని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్‌గారు చెప్పారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పోలీస్ కమీషనర్ గారు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ మీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐ.పి.ఎస్ గారు, విజయవాడ కాల్‌మనీ ఏసిపి శ్రీ ప్రకాష్ బాబు గారు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు,బార్ అసోసియేషన్ (బీబీఏ) నూతన అధ్యక్షులు శ్రీ కొండపల్లి సత్యన్నారాయణ గారు మరియు అసోషియేషన్ నూతన కార్యవర్గం పాల్గొన్నారు.

--xx---